FNCC

# NEWS LETTER

## March 2026



# FILMNAGAR CULTURAL CENTER

Dr. D. Ramanaidu Building, Road No. 6, Filmnagar,
Jubilee Hills, Hyderabad-96. Ph: 040-23636100 & 040-29556121
web : www.filmnagarculturalcenter.com, Email: fncc123@gmail.com



FNCC

## MESSAGE FROM
## THE HON. SECRETARY

**ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ కుటుంబ సభ్యులందరికీ నమస్కారం.**

మనం ఆధునిక యుగంలో ఉన్నాము. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంత అభివృద్ధి సాధించినా, తర తరాలుగా వస్తున్న సనాతన ధర్మం, మన జీవన విధానం ప్రపంచంలోనే ఆదర్శంగా నిలుస్తుందని చెప్పడంలో అతిశయోక్తి కాదు.

మానవ జీవితం సుఖసంతోషాలతో సాగిపోవాలని అందరూ కోరుకుంటారు. అయితే దేశాల మధ్య అశాంతి, అలజడి, ఆధిపత్యం సాధించాలనే ధోరణి... మానవ వినాశనానికి దారితీస్తున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధం... మనిషిని నిద్రపోనివ్వడం లేదు.

మానవుడు సాధించిన ఈ ప్రగతి, ఈ అణుబాంబులు... మారణహోమానికేనా?

ఈ పరిస్థితుల్లో సనాతన ధర్మం ఆవశ్యకత అనివార్యమనిపిస్తుంది.

మన వేదాలు ఆధారంగా, సత్యం, ధర్మం, అహింస, కర్మ సిద్ధాంతాలను బోధిస్తూ మానవాళికి ఆధ్యాత్మిక, నైతిక మార్గదర్శకత్వం వహించేదే సనాతన ధర్మం. మానవాళి అంతా "వసుధైక కుటుంబం". అంతేకాదు, "సర్వేజనా సుఖినోభవంతు" అనే సూక్తికి ఈ ధర్మం ప్రాధాన్యత ఇస్తుంది.

సనాతన అంటే శాశ్వతమైనది. ఇది వేదాల నాటిదని చెబుతారు. ఇది సింధు లోయ నాగరికత కంటే ముందే ఉనికిలో ఉందని, వేదాలు, ఉపనిషత్తుల ద్వారా వ్యాప్తి చెందిందని నమ్ముతారు. ఇది హిందూ జాతి వేలాది సంవత్సరాలుగా అనుసరిస్తున్న ఆధ్యాత్మిక జీవన విధానం.

సనాతన ధర్మం నిజాయితీ, సహనం, ఆత్మనిగ్రహం, జీవ హింస చేయకపోవడం, సత్ప్రవర్తన కలిగి వుండాలని ప్రబోధిస్తుంది.

మానవుని ఆధ్యాత్మిక మార్గంలో నడిపే ఒక జీవన మహత్తర విధానం.

ఇది విశ్వ వ్యాప్తమైనప్పుడు మానవుడు స్వేచ్ఛగా, శాంతి మార్గంలో, నిర్భయంగా పయనిస్తాడు.

రవీంద్రనాథ్ టాగోర్ 1910లో తన 'గీతాంజలి' కావ్యంలో ఇలా పేర్కొన్నాడు.

"ఎక్కడ మనసు నిర్భయంగా వుంటుందో,
ఎక్కడ మనుషులు తలలెత్తుకొని తిరుగుతారో,
ఎక్కడ జ్ఞానం విరివిగా వెలుస్తుందో,
ఎక్కడ మనసు నిరంతరం వికసించే భావాలలోకీ, కార్యాలలోకీ
నీచే నడపబడుతుందో,
ఆ స్వేచ్ఛా స్వర్గానికి,
తండ్రీ, నా దేశాన్ని మేల్కొలుపు".

అవును వైషమ్యాలు, స్పర్ధలు, ఆధిపత్య పోరు, అహంకారం లేని నేతలు, మానవాళి అంతా ఒక్కటే అన్న సమైక్య భావన, పరస్పర సహకారం మనుషుల్లో ఏర్పడాలంటే... సనాతన ధర్మ మార్గమొకటే శరణ్యం.

**మీ కార్యదర్శి**
**తుమ్మల రంగారావు**

FNCC

## Management Committee 2024-2026

President
Sri K.S. Rama Rao

Vice-President
Sri S.N. Reddy

Secretary
Sri Tummala Ranga Rao

Joint Secretary
Sri K. Sadasiva Reddy

Treasurer
Smt. Jujala Shailaja

Committee Members
Sri Kaja Surya Narayana
Sri K. Murali Mohan Rao
Sri S. Navakanth
Sri Bhaskar Naidu
Sri J. Balaraju
Sri Edida Sathish (Raja)
Sri V.V. Gopala Krishnam Raju (Venu)
Sri Ch. Vara Prasada Rao
Sri Koganti Bhavani


This magazine is for circulating among Members of FNCC only

## IMPORTANT NOTICE TO MEMBERS

**Sub:** Obtaining of services at FNCC on the strength of his/her own Membership Card - Reg.

* * *

As per Rules of the FNCC, a Member of the FNCC is allowed to avail services/facilities at the FNCC on the strength of Membership-Card issued on his/her name only. Membership Card is an ID-Card for any Member. It should be used by the Card-holder only.

As per procedure approved by the Mgt. Committee / General Body since long, ***Member who is shown in the membership Card should be present on the Table to get service or to order service for his/her guest.*** Any time, the Club management may ask for membership Card of the Member and the member should show his membership Card when asked for by the management to extend service to the member or his/her guest.

No Member is entitled to have access towards any facility or obtain service at any facility on the strength of other Member's membership Card. Such practice is against to the rules of the FNCC and it amounts to an offence on the part of the members concerned.

***In the interest of the FNCC, all Members are hereby requested to utilise the services in the FNCC on the strength of the membership Cards issued on their respective names only.***

**Tummala Ranga Rao**

**Hon. Secretary**

Events we had

FNCC

## మన ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో

# ఆహ్లాదకరంగా మహిళా దినోత్సవం

ఎక్కడ మహిళలు పూజింపబడతారో, అక్కడ శాంతి, సౌభాగ్యాలు, సమానత్వం ఉంటుందని పెద్దలు చెబుతారు.

మహిళల ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతిక కార్యకలాపాలను గుర్తించి, సమానంగా గౌరవించాలని, స్త్రీ, పురుష భేదం విడనాడి ప్రోత్సహించినప్పుడే, మహిళాభివృద్ధి సాధ్యమని చెప్పడమే ఈ మహిళా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.

1900లో అమెరికాలో మహిళల హక్కుల కోసం తిరుగుబాటు జరిగింది. పురుషులతో పాటు సమంగా జీతం, పని గంటలు ఉండాలని నినాదాలు చేశారు, పోరాడారు. ఫలితంగా 1910లో అమెరికాలో వీరి ఉద్యమానికి మద్దతుగా 'నేషనల్ ఉమెన్స్ డే' ప్రారంభమయ్యింది. 1975లో ఐక్యరాజ్య సమితి అధికారికంగా గుర్తించింది. 1977 నుంచి మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది.

అప్పటినుంచి ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటారు.

2026కు సంబంధించి మహిళా సాధికారత, సమానత్వం, నాయకత్వంను దృష్టిలో పెట్టుకొని... ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, సమూలమైన మార్పులు తీసుకురావడానికి ఈసారి ప్రత్యేక థీమ్‌ను రూపొందించారు.

మన ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము.

మహిళల కోసం ఎన్నో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నాము. మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం మన ఆనవాయితీ. ఈ సందర్భంగా మహిళా సభ్యులందరికీ అభినందనలు.










FNCC
FILMNAGAR CULTURAL CENTER
FNCC




FNCC


FNCC







*Events we had*

FNCC

# ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో తెలుగువారి పండుగ ఉగాది

ఉగాది తెలుగువారి నూతన సంవత్సరాది.  ఈ పండుగ  చైత్ర శుద్ధ పాడ్యమి రోజు వస్తుంది. 'యుగ' (కాలం)  'ఆది' (ప్రారంభం) నుంచి  ఆవిర్భవించిందని ఆర్యులు చెబుతారు. వసంత ఋతువు ఆరంభంకు గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటారు.

ప్రతి సంవత్సరం మార్చి లేదా ఏప్రిల్ నెలల్లో చైత్ర మాసం మొదటి రోజున ఈ పండుగ వస్తుంది. ఉగాది పండుగ రోజు పచ్చడిని ప్రత్యేకంగా చెప్పుకోవాలి.

వేపపువ్వు (చేదు), బెల్లం (తీపి), చింతపండు (పులుపు), ఉప్పు (ఉప్పు), కారం (కారం), మామిడికాయ (వగరు) లతో ఈ పచ్చడిని తయారుచేస్తారు. ప్రతి మనిషి జీవితంలో వచ్చే కష్టసుఖాలను వీటితో పోలుస్తారు. ఈ రుచుల్లాగే అన్నింటినీ సమంగా తీసుకోవాలనే సందేశాన్ని ఈ ఉగాది పచ్చడి మనకు అందిస్తుంది.

మన ఫిలింనగర్ కల్చరల్ సెంటర్లో ఈ ఉగాది పచ్చడితో పాటు తెలుగు వారి వంటకాలను సభ్యులతో చక్కటి భోజనం ఏర్పాటు చేసింది. సభ్యులంతా కుటుంబాలతో వచ్చి ఉగాదిని వేడుకగా జరుపుకున్నారు.










FNCC















## Events we had

# ఫిలింనగర్ కల్చరల్ సెంటర్‌లో శ్రీరామనవమి




మన ఫిలింనగర్ కల్చరల్‌లో శ్రీరామ నవమి పండుగను సభ్యులు ఆత్మీయంగా జరుపుకున్నారు.

త్రేతాయుగంలో జన్మించిన శ్రీరామచంద్రుని జన్మదినం... వసంత ఋతువులో చైత్ర శుద్ధ నవమి రోజు పునర్వసు నక్షత్రపు కర్కాటక లగ్నంలో అభిజిత్ ముహూర్తంలో రాములవారు జన్మించారు. చైత్ర శుద్ధ నవమి నాడే శ్రీ సీతారాముల కళ్యాణం, పట్టాభిషేకం కూడా జరిగిందని భక్తుల నమ్మకం.

తెలంగాణాలోని భద్రాచలంలో సీతారామ కళ్యాణం, పట్టాభిషేక మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లోని కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ధ్వజారోహణ కార్యక్రమం వైభవముగా జరిగింది.

శ్రీరామచంద్రుడు తెలుగు వారికి ఆదర్శం, ఆరాధ్యనీయుడు.











## AN APPEAL TO MEMBERS

Members are requested not to use abusive language towards Staff, as they are also a part of the FNCC family. In the larger interest of the FNCC, Management will be compelled to take disciplinary action against erring Member in this regard.

Kindly cooperate to keep "harmonious industrial relations" in the FNCC between the Members and the Staff.

***"Members are requested to take care of your personal belongings. Management will not be responsible for any loss or damage."***

**- Management Committee**



# తెలంగాణ తొలి తరం నట రత్నం

# పైడి జైరాజ్

తెలంగాణ ప్రాంతం నుంచి బొంబాయి నగరానికి వెళ్లి తన ఉనికిని చాటుకొంటూ హిందీ చిత్ర రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన నటుడు పైడి జైరాజ్. శాంతారామ్, అశోక్ కుమార్, పృథ్వీరాజ్ కపూర్, మోతీలాల్ సమకాలీకుడైన జైరాజ్ ప్రతిభావంతుడైన నటుడు, నిర్మాత, దర్శకుడు. 'భారత కోకిల' సరోజిని నాయుడు భర్త ముత్యాల గోవింద రాజులు నాయుడు జైరాజ్‌కు స్వయానా మేనమామ. అయినా ఆ విషయాన్ని ఎప్పుడూ ఆయన చెప్పుకోలేదు.



జైరాజ్ 11 మూకీ చిత్రాల్లో, 156 టాకీ చిత్రాల్లో నటించాడు.

హిందీతో పాటు ఉర్దూ, మరాఠీ, గుజరాతీ భాషల్లో వైవిధ్యమైన పాత్రల్లో నటించాడు.

జైరాజ్ పూర్తి పేరు పైడిపతి జైరుల నాయుడు. 1909 సెప్టెంబరు 28న కరీంనగర్ లో అచ్యుతయ్య నాయుడు, తాయారమ్మ దంపతులకు జన్మించాడు.

తండ్రి ఉద్యోగరీత్యా ఆ కుటుంబం హైదరాబాద్‌కు వచ్చేసింది. జైరాజ్ విద్యాభ్యాసం ఇక్కడే సాగింది. చదువుకునే రోజుల్లోనే నటనపై ఆసక్తి ఏర్పడింది. నిజాం కళాశాలలో బీఎస్సీ చదువుతూ నాటకాల్లో నటించేవాడు. క్రమంగా చదువుకున్నా నాటకాలకు ప్రాధాన్యత ఇవ్వసాగాడు. చదువును మధ్యలో వదిలి 1928లో బొంబాయి నగరానికి వెళ్ళిపోయాడు.

మూకీ సినిమాల్లో నటించడానికి, బొంబాయిలో బ్రతకటానికి సినిమాకు సంబంధించిన అనేక పనులు చేశాడు. కష్టాలు, నష్టాలు భరించాడు. అవమానాలను దీవెనలుగా భావించాడు. తాను నమ్మిన లక్ష్యం వైపు అడుగులు వెయ్యసాగాడు. ఆయన కృషి వృధాగా పోలేదు. 1929లో 'స్టార్ క్లింగ్ యూత్' అనే మూకీ సినిమాలో ఓ వేషం సంపాదించాడు. అదే జైరాజ్ జీవితాన్ని మలుపు తిప్పింది. ఆ తరువాత అనేక మూకీ సినిమాల్లో అవకాశాలు వచ్చాయి.

1931 లో టాకీ సినిమాలు మొదలయ్యాయి. జైరాజ్‌కు 'షికారీ' అనే టాకీలో నటించే అవకాశం వచ్చింది. ఆ తరువాత జైరాజ్ ప్రతిభను సినిమా రంగం గుర్తించింది. జైరాజ్ పెరిగింది హైదరాబాద్‌లో కావడంవల్ల ఉర్దూ బాగా మాట్లాడేవాడు. దీనికి తోడు ఆకట్టుకొనే రూపం, నటనలో అనుభవం జైరాజ్‌ను వెతుక్కుంటూ అవకాశాలు వచ్చాయి.

మాయా జాల్, పటిట్ పవన్, ఔరత్ కా దిల్, మజ్దూర్, షేర్ దిల్ ఔరత్, జీవన్ నాటకం, తూఫానీ ఖజానా, బాబీ, మధుర్ మిలన్, జుగారి, లెదర్ ఫేస్, చాంబే ది కలి, ప్రభాత్, మాలా, స్వామి, నయా దునియా, ఖిలోనా, తమన్నా, నయా కహానీ, హమారీ బాత్, ప్రేమ్ సంగీత్, పన్నా, రహత్, షాజహాన్, సల్గిరా, రాజ్‌పుతాని, మన్మణి, సాజన్ కా ఘర్, అంజుమన్, ఆజాదీ కి రాహ్ పర్, దరోగాజీ, రూమల్, సింగార్, అమర్ కహానీ, రాజ్‌పుత్, సాగర్, లాల్ కున్వర్, రేషమ్, బాద్బాన్, తీరాందాజ్,





ఇన్సానియత్, పరివార్, హతిమ్ తాయ్, ముంతాజ్ మహల్, చార్ దిల్ చార్ రహేన్, రిటర్న్ ఆఫ్ ఎ సూపర్ మేన్, లాల్ ఖిలా, వీర్ దుర్గాదాస్, చాంబే ది కలి, రజియా సుల్తానా, ఆస్ కా పంచీ, జై చితోడ్, పిక్ పాకెట్, గుల్–ఎ–బకావాలి, ఖుఫియా మహల్, బాఘి హసీనా, ముజ్రిం కౌన్ ఖూని కౌన్, మాయ, బహారోన్ కే సప్నే, నీల్ కమల్, గుణా ఔర్ కానూన్, జీవన్ మృత్యు, నాదాన్, చోటీ బహు, చింగారి, షెహ్జాదా, గెహ్రీ చాల్, సూరజ్ ఔర్ చందా, ఛలియా, నాగ మేరే సాథీ, చోర్ చోర్, ఫస్లా, షోలే, కాలా సోనా, ధర్మాత్మ చిత్రాల్లో జైరాజ్ వైవిధ్యమైన పాత్రల్లో నటించాడు. 1951లో నర్గీస్ నాయికగా 'సాగర్' అనే చిత్రాన్ని జైరాజ్‌లో నిర్మించాడు.

షాజహాన్, పృధ్వీరాజ్ చౌహాన్, రాణా ప్రతాప్, టిప్పు సుల్తాన్, అల్లావుద్దీన్, చంద్రశేఖర ఆజాద్ లాంటి పాత్రల్ని ధరించిన జైరాజ్ ప్రేక్షకులతో ప్రశంసలు అందుకున్నాడు.

అయితే జైరాజ్ తెలుగువాడై ఉండి కూడా ఒక్క తెలుగు చిత్రంలోనూ నటించలేదు.

1980లో భారతీయ సినిమా రంగానికి చేసిన సేవలకు భారత ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో గౌరవించింది. ఈ అవార్డు అందుకున్న రెండవ తెలుగు వాడు జైరాజ్ కావడం విశేషం.

జైరాజ్ సావిత్రి అనే పంజాబీ యువతిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. 1995లో జైరాజ్ నటించిన చివరి చిత్రం 'గాడ్ అండ్ గన్ ' సినిమా విడుదలయ్యింది.

2000 సంవత్సరం ఆగష్టు 11న తన 91వ ఏట జైరాజ్ తుది శ్వాస విడిచారు.

బి.ఆర్.ఎస్. ప్రభుత్వం జైరాజ్ పేరుతో 'పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్'ను రవీంద్ర భారతిలో ప్రారంభించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ ఫిలిం అవార్డుల్లో జైరాజ్ పేరుతో జాతీయ అవార్డును ప్రవేశపెట్టింది.

తెలంగాణ మట్టిలో పుట్టి నటరత్నంగా ఎదిగిన జైరాజ్ ఎందరికో స్ఫూర్తిని కలిగించారని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

– **భగీరథ,** సీనియర్ జర్నలిస్ట్

## అభినందనలు

**"ఇండియన్ బాడీ బిల్డర్స్ ఫెడరేషన్" నిర్వహించిన 17వ సీనియర్ పురుషుల & మహిళల బాడీ బిల్డింగ్ ఛాంపియన్‌షిప్ – 2026, మధ్యప్రదేశ్‌లో, FNCC సిబ్బంది జిమ్ కోచ్ అయిన శ్రీ జక్కుల గోపాల్ మొదటి స్థానం సాధించారని తెలియజేయడానికి FNCC చాలా సంతోషిస్తోంది.**



MSN REALTY

CRAFTING BETTER SPACES

# ONE by MSN

NEOPOLIS

## STEP INTO THE EXPERIENCE LOUNGE

OSMAN SAGAR VIEWS | MINIATURE ONE | SHOW-HOME | AV WALKTHROUGH

## ONE OF A KIND 4 BHK EXPANSIVE RESIDENCES

5,250 - 7,460 SFT

LUXURY STARTS FROM **7.2 CR***

SCAN FOR LOCATION

RESERVE YOUR PRIVATE VIEWING

**9142 135 135**

www.msnrealty.com

SCAN FOR WEBSITE

**CORPORATE OFFICE:** MSN Realty H. No. 2-91/10 &11, Laxmi Cyber City, Whitefields, Kondapur, Hyderabad, Telangana, India - 500084

**SITE ADDRESS:** ONE by MSN, Plot No 1, NEOPOLIS, Kokapet, Hyderabad, Telangana - 500075

Member NAREDCO TELANGANA | Member of CREDAI HYDERABAD | Project funded by ICICI Bank

DISCLAIMER: All norms and requirements pertaining to the environment, fire services, HMDA rules and regulations have been adhered to while designing One by MSN. The pictorial representation herein are merely creative imagination. Actual product may differ from what is indicated herein. The photographs contained herein may be stock/rendered photography used for illustrative purposes only. MSN Urban Ventures LLP reserves all rights on this offer & can change terms without any intimation/notice.

TG RERA NO: P02400009393
HMDA NO: 011159/BP/HMDA/2925/SKP/2024












# గద్దర్ ఫిలిం అవార్డు విజేతలకు అభినందనలు

FNCC










శ్రీ పరాభవనామ సంవత్సరం రోజు తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ హైటెక్ సిటీలో గద్దర్ ఫిలిమ్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి శ్రీ ఏ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, ఎఫ్.డి.సి. ఛైర్మన్ శ్రీ దిల్ రాజు... విజేతలకు అవార్డులను ప్రదానం చేశారు.

మన ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సభ్యులైన మెగాస్టార్ చిరంజీవి, శ్రీమతి జయసుధ కపూర్, శ్రీ అక్కినేని రమేష్ ప్రసాద్, శ్రీ చలసాని అశ్వనీదత్, శ్రీ అక్కినేని నాగ చైతన్య, శ్రీ శివాజీ రాజా, శ్రీ సుద్దాల అశోక్ తేజ 2025వ సంవత్సరానికి అవార్డులను స్వీకరించారు.

| | | |
|---|---|---|
| ఎన్.టి.ఆర్. జాతీయ అవార్డ్ | – | మెగాస్టార్ చిరంజీవి |
| రఘుపతి వెంకయ్య అవార్డు | – | అక్కినేని రమేష్ ప్రసాద్ |
| నాగిరెడ్డి చక్రపాణి అవార్డు | – | చలసాని అశ్వనీదత్ |
| అక్కినేని జాతీయ అవార్డు | – | జయసుధ కపూర్ |
| డా॥ సి. నారాయణరెడ్డి అవార్డు | – | సుద్దాల అశోక్ తేజ |
| తండేల్ చిత్రానికి కథానాయకుడుగా | – | అక్కినేని నాగ చైతన్య |
| దండోరా చిత్రంలో ఉత్తమ సహాయ నటుడు | – | ఎస్. శివాజీ |

# అవార్డు కమిటీ సభ్యులకు, విజేతలకు అభినందనలు








తెలంగాణ ప్రభుత్వం 2025వ సంవత్సరం గద్దర్ సినిమా అవార్డుల ప్రధానోత్సవాన్ని గత నెల ఉగాది రోజు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించింది.

సినిమాలు, వ్యక్తిగత అవార్డుల ఎంపిక కోసం ప్రధాన కమిటీ అధ్యక్షుడుగా సంగీత దర్శకుడు శ్రీ మణిశర్మను నియమించింది. అలాగే ప్రత్యేక అవార్డుల ఎంపిక కమిటీ అధ్యక్షుడుగా శ్రీ తమ్మారెడ్డి భరద్వాజను నియమించింది. ఈ ఇద్దరూ మన ఫిలింనగర్ సభ్యులు కావడం విశేషం.

శ్రీ మణిశర్మ, FM-021, ఛైర్మన్, కమిటీలో సభ్యులుగా శ్రీమతి రోజా రమణి, PM-008, శ్రీ అశోక్ కుమార్, A-008, శ్రీ కె. ఉమామహేశ్వరరావు, PM-159 ఉన్నారు.

శ్రీ తమ్మారెడ్డి భరద్వాజ, B-001, ఛైర్మన్ కమిటీలో FNCC ప్రెసిడెంట్ శ్రీ కె.ఎస్. రామారావు, R-003, శ్రీ ఎస్. గోపాల్ రెడ్డి, PM-093, శ్రీ శివలెంక కృష్ణప్రసాద్, FM-017, శ్రీ దిల్ రాజు, DN-422 చలన చిత్ర అభివృద్ధి సంస్థ అధ్యక్షులు ఈ కమిటీలకు కన్వీనర్‌గా ఉన్నారు. ఈ రెండు కమిటీల్లో వున్న వీరంతా మన ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సభ్యులే.

గత సంవత్సరం డిసెంబర్ 31న నాని సమర్పణలో రామ్ జగదీష్ దర్శకత్వం వహించిన "కోర్ట్" సినిమా, వేణు ఊడుగుల, సాయిలు కంపాటి దర్శకత్వంలో రూపొందిన "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాలను ఉత్తమ చిత్రాలుగా ఎంపిక చేసి ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ అవార్డులను ప్రదానం చేసింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ రెండు చిత్రాలను ఎంపిక చేసి వాటికి అవార్డులను ఇవ్వడం కల్చరల్ సెంటర్‌కు ఎంతో గర్వకారణం.

FNCC

FILMNAGAR CULTURAL CENTER
HYDERABAD

Date : 29.03.2026

Dear Members,

**ANNUAL SUBSCRIPTION F.Y. 2026 - 2027**

Members are hereby informed that if they desire to pay monthly Subscription for the entire year (01.04.2026 to 31.03.2027) at a time, they can do so at a concessional amounts shown hereunder on or before 30th April, 2026. On this payment of Monthly Subscription for the entire year at a time, Members will get concession of an amount equivalent to 2 months Subscription amounts as shown below **(Last date 30.04.2026).**

**CATEGORYWISE ANNUAL SUBSCRIPTION DETAILS FOR THE YEAR F.Y. 2026 - 2027**

| S.No. | Category | Subscription per month (Incl.GST @ 18%) | Subscription per year (Incl.GST @18%) | Amount Payable after discounted price Annual Subscription (10 Months Incl.GST@18%) |
|---|---|---|---|---|
| 1 | Promotee Member (PM) | 500/- | 6,000/- | 5,000/- |
| 2 | Member Spouse (MS) | 450/- | 5,400/- | 4,500/- |
| 3 | Associate Member (AM) | 600/- | 7,200/- | 6,000/- |
| 4 | Permanent Member (PMT) | 600/- | 7,200/- | 6,000/- |
| 5 | Senior Citizen (SC) | 450/- | 5,400/- | 4,500/- |
| 6 | Single Lady (SL) | 600/- | 7,200/- | 6,000/- |
| 7 | Film Member (FM) | 450/- | 5,400/- | 4,500/- |
| 8 | Promotee "D" (PMD) | 450/- | 5,400/- | 4,500/- |
| 9 | Membership Transferee (MT) | 600/- | 7,200/- | 6,000/- |
| 10 | Temporary Member (TM) | 700/- | 8,400/- | 7,000/- |
| 11 | Corporate Member (CM) | 1200/- | 14,400/- | 12,000/- |
| 12 | Non-Residential Member (NRM) | 600/- | 7,200/- | 6,000/- |
| 13 | Permanent Honorary Member(PHM) | 600/- | 7,200/- | 6,000/- |
| 14 | Physically Disabled Member(PDM) | 450/- | 5,400/- | 4,500/- |

**NOTE: who crossed 65 years need not to pay Annual Subscription.**

**RATES OF ANNUAL SUBSCRIPTION FOR ALL SPORTS :**

1. For entire Family @ Rs.21,000/- (Incl. GST)
2. For individual in a Family @ Rs.16,000/- (Incl.GST)

**(Last date . 30.04.2026)**

Members can avail this facility.

TUMMALA RANGA RAO
HON.SECRETARY

# RULES OF FNCC

The following rules of FNCC are notified for favour information of Members and their compliance wherever necessary

## 1. GUESTS:

a) Maximum 4 (four) Guests are allowed along with one Member.

b) **Guest should accompany the Member concerned for their entry into the FNCC. Member should be present with his/her Guest to extend services to their Guests. Further Registration of Guests while entering the FNCC & presence of Member along with guests are compulsory to extend service to their guests. Members shall not leave the FNCC leaving their guests in FNCC.**

c) Member has to show Guests Registration coupon to the serving staff to claim service to his/her guests.

d) Members are not permitted to register other Member's guest on his/her membership.

e) Member who intends to bring more than 4 guests subject to a maximum of 12 guests, 12 hours advance intimation has to be given to the AGM to make necessary arrangements.

## 2. FOOD & LIQUOR FROM OUTSIDE:

Members and their Guests are strictly not allowed to bring outside food/beverages into the FNCC promises.

## 3. DRESS REGULATIONS:

Members and their Guests wearing Sports dress, i.e., Shorts, Track pants, V-neck shrugs, Collarless T-Shirts(in any form & style), Slippers will not be allowed in any part of the Center, except in Sports areas.

Administration reserves the right to refuse admission to anyone who is not properly dressed.

## 4. COMPLAINTS / GRIEVANCES / SUGGESTIONS OF MEMBERS:

i) No employee of the Centre shall be scolded reprimanded or Punished by a Member. Any grievance, complaints or suggestions of Members shall have to be communicated to the Secretary in writing through the Complaints / Suggestion Book at the reception.

ii) Members may communicate their complaints / grievances to the F&B Manager or the AGM through phone, AGM shall not be called for towards them. Members may contact them in person in office, if necessary.

## 5. PARKING OF VEHICLES:

i) Parking of vehicles in front of Sports Complex or nearby Parcels Section is not allowed. Members have to park their vehicles in the Parking yard only.

ii) Valet driver is available from 4pm to 10.30pm. Members can utilize his services for parking of their vehicles in Gate-I parking yard.

iii) Gate–2 parking is only for owner-driven vehicles. Members to please cooperate in this regard.

iv) Vehicles of anybody are not allowed to be kept in the FNCC during its closing ours.



## PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNT FOR THE MONTH OF FEBRUARY, 2026

### Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

### DIVISION OF INCOME SECTION WISE - FEBRUARY, 2026

| PARTICULARS | INCOME JAN, 26 Amt. (Rs.) | INCOME FEB, 26 Amt. (Rs.) |
|---|---|---|
| **Purchases-Provisions** | **71,03,015** | **70,12,188** |
| Add : Opening Stock | 13,24,384 | 8,33,910 |
| Total Stock : | 84,27,399 | 78,46,098 |
| Less : Closing Stock | 8,33,910 | 9,84,965 |
| **Total Consumed Stock :** | **75,93,489** | **68,61,133** |
| **Purchases-Liquor** | **95,82,372** | **25,68,453** |
| Add : Opening Stock | 1,70,48,377 | 2,32,64,379 |
| Total Stock : | 2,66,30,749 | 2,58,32,832 |
| Less : Closing Stock | 2,32,64,379 | 2,23,38,499 |
| **Total Consumed Stock :** | **33,66,370** | **34,94,333** |
| **Purchases- Beverages** | **1,32,080** | **1,27,870** |
| Add : Opening Stock | 69,428 | 85,924 |
| Total Stock : | 2,01,508 | 2,13,794 |
| Less : Closing Stock | 85,924 | 63,677 |
| **Total Consumed Stock :** | **1,15,584** | **1,50,117** |
| **Purchases-Cigarettes** | **-** | **24,942** |
| Add : Opening Stock | 20,850 | 2,363 |
| Total Stock : | 20,850 | 27,305 |
| Less : Closing Stock | 2,363 | 10,339 |
| **Total Consumed Stock :** | **18,487** | **16,966** |
| **Purchases-Cards** | **1,41,825** | **1,31,947** |
| Add : Opening Stock | 1,10,544 | 1,32,143 |
| Total Stock : | 2,52,369 | 2,64,090 |
| Less : Closing Stock | 1,32,143 | 1,59,818 |
| **Total Consumed Stock :** | **1,20,226** | **1,04,272** |
| **Total Stock Consumed for the month** | **1,12,14,156** | **1,06,26,821** |
| Sales for the month | | |
| Canteen Sales-Regular | 39,24,401 | 36,55,310 |
| Canteen Sales-Party | 58,56,185 | 72,49,909 |
| Total CanteenSales for the month | 97,80,586 | 1,09,05,219 |
| Liquor Sales-Regular | 34,64,715 | 34,02,412 |
| Liquor Sales-party | 3,48,732 | 5,60,069 |
| Liquor Offer Sales - Regular | 6,78,364 | 7,24,475 |
| Liquor Offer Sales - Senior Citizen | 2,464 | 10,415 |
| **Total Liquor Sales for the month** | **44,94,275** | **46,97,371** |
| Card Sales (Total Receipts 16,88,600 - GST 80,409) | 17,50,571 | 16,08,191 |
| **Total Card Sales** | **17,50,571** | **16,08,191** |
| Beverages-Regular | 1,00,883 | 1,17,699 |
| Beverages-Party | 85,962 | 1,41,593 |
| **Total Beverage Sales for the month** | **1,86,845** | **2,59,292** |
| Cigarettes- Sales-Regular | 20,307 | 19,417 |
| Cigarettes- Sales-Party | 204 | - |
| **Total Cigarettes Sales for the month** | **20,511** | **19,417** |
| **Overall Sales for the month** | **1,62,32,788** | **1,74,89,490** |

# PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNT FOR THE MONTH OF FEBRUARY, 2026

## Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

## DIVISION OF INCOME SECTION WISE - FEBRUARY, 2026

| PARTICULARS | INCOME JAN, 26 Amt. (Rs.) | INCOME FEB, 26 Amt. (Rs.) |
|---|---|---|
| **Add : Other Income :** | | |
| Guest Rooms Rent charges | 13,49,038 | 13,54,401 |
| Library Cess | 43,728 | 43,872 |
| Facility Charges | 75,100 | 74,800 |
| Subscription Fee (From Members) | 14,78,328 | 14,86,413 |
| Subscription Fee (From Dependent Members) | 15,225 | 15,775 |
| Subscriptions - Billards | 3,303 | 2,286 |
| Subscriptions - Gym | 67,329 | 55,902 |
| Subscriptions - Shuttle | 24,635 | 23,803 |
| Subscriptions - Yoga | 1,524 | 2,286 |
| Subscriptions - Tennis | 27,440 | 31,919 |
| Subscriptions - Pickle Ball | - | 6,023 |
| Subscriptions - Swimming Pool | 48,158 | 71,896 |
| Aqua Woga & Aqua Zumba Guest Receipts | 28,474 | 14,237 |
| Sale of Shuttle Cocks | 1,12,334 | 1,08,030 |
| Guest Charges-Tennis / Shuttle | 44,831 | 45,027 |
| Guest Fee - Canteen /Affiliated Member | 2,76,900 | 2,53,600 |
| Interest received from over due bills | 91,908 | 90,933 |
| Banquet Hall Rent Charges | 70,000 | 30,000 |
| Terrance/Pool Area Rent/Conference Hall | 62,000 | 78,000 |
| Home Theatre rent | 8,000 | 10,000 |
| Business Center Charges | 9,600 | 9,200 |
| Sale of Application Forms | 14,000 | 28,000 |
| Postage & Courier charges received from Members | 77,400 | 77,655 |
| Commission on SPA | 1,37,691 | 1,58,939 |
| Commission on Fruit Juices | 20,149 | 24,410 |
| Commission on Coffee Shop Sales | - | 36,049 |
| Parcel Box Receipts | 1,02,371 | 91,625 |
| Maintenance Charges - Banquet Parties | 1,44,000 | 1,55,000 |
| Sale of Iron Scrap / Old A/cs / Scrap materials Etc., | 22,068 | 1,23,019 |
| Women Entertainment Receipts (Regular) | 2,09,950 | 33,050 |
| Interest received from Banks | 55,295 | 1,10,043 |
| Cancellation charges Guest Rooms (13,250) & Parties (6,356) | 29,274 | 19,606 |
| Sale of T-Shirts | 2,700 | 13,200 |
| Massage Chair Rent Received | 950 | 2,250 |
| Temporary Smart Card Chgs. | 9,525 | 10,575 |
| Advertisement Receipts | 53,000 | 89,000 |
| **Total Other Income for the month** | **47,16,228** | **47,80,824** |
| **Total income for the month (Sales+Other Income)** | **2,09,49,016** | **2,22,70,314** |
| **Less : Consumed Stock Value** | **1,12,14,156** | **1,06,26,821** |
| **Gross Income for the month** | **97,34,860** | **1,16,43,493** |
| **Less : Total Expenditure for the month** | **89,34,458** | **1,04,35,460** |
| **Net Excess of Income Over The Expenditure** | **8,00,402** | **12,08,033** |
| **OVER ALL EXCESS OF INCOME OVER THE EXPENDITURE FOR THE MONTH** | **8,00,402** | **12,08,033** |

# PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNTS OF FNCC FOR THE MONTH OF FEBRUARY, 2026

## Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms

## Division of EXPENDITURE - FEBRUARY, 2026

| PARTICULARS | EXP. FOR THE MONTH JAN'26 | EXP. FOR THE MONTH FEB'26 |
|---|---|---|
| **STAFF SALARIES-FNCC** | | |
| Salaries - Staff | 26,68,607 | 26,45,558 |
| Security Service - FNCC | 1,62,714 | 1,58,840 |
| EPF Contribution For Staff | 1,46,510 | 1,50,823 |
| E.S.I.Contribution For Staff | 6,747 | 6,747 |
| **Total Monthly FNCC Salaries** | **29,84,578** | **29,61,968** |
| **Other Payments to Staff** | | |
| Over Time Charges - Kitchen & Pub Staff | 1,45,855 | 1,52,320 |
| Over Time Charges - Security Guards | 8,750 | 6,783 |
| Leave Encashment (Rahmatul Alamin) | - | 62,333 |
| **Total Other Payments to Staff** | **1,54,605** | **2,21,436** |
| **Grand Total** | **31,39,183** | **31,83,404** |
| **OUT SOURCING SALARIES:** | | |
| Service Charges-House Keeping (A&M Facility Management) | 6,08,846 | 5,36,579 |
| Service Charges-Waiters (A&M Facility Management) | 40,368 | 35,230 |
| Service Charges - Krishna Manpower Service - Waiters | 1,67,351 | 1,36,524 |
| House Keeping - OT Charges | 53,400 | 55,050 |
| Service Charges - Venus Manpower Consultancy | 13,93,497 | 14,13,365 |
| Security Service Charges (Capsten Security) | 3,06,634 | 3,06,018 |
| ODC Boys Charges (Out Sourcing Boys for Banquet Parties) | 1,90,625 | 2,81,250 |
| ODC Boys Charges (Out Sourcing Boys Regular Service) | 5,53,125 | 4,67,500 |
| **Total Monthly Outsourcing Salaries** | **33,13,846** | **32,31,516** |
| **GRAND TOTAL (FNCC & OUTSOURCING WAGES)** | **64,53,029** | **64,14,920** |
| **OTHER EXPENDITURE:** | | |
| Electricity Charges (after deducting from outlets - 26,696 & Solar Consumption - 2876 units @ 11.20 - 32,211/-) | 6,31,731 | 6,62,201 |
| Water Charges-HMWS &SB (after deducting from outlets-5,400) | 11,124 | 3,811 |
| Bank Charges | 54,907 | 56,647 |
| Aqua Woga & Aqua Zumba Class charges | 50,000 | 50,000 |
| Pest Control Charges | 56,640 | 56,640 |
| Dobhi Charges | 34,180 | 40,333 |
| Tata Sky Charges | 15,279 | 17,999 |
| Postage & Courier charges | 90,376 | 1,05,899 |
| Purchase - Dispossables | 1,33,109 | 1,16,390 |
| Purchase - Aquafina Water Bottles - 250 ML | 2,42,124 | 2,63,172 |
| Purchase - Parcel Bowls | 90,211 | 69,325 |
| Purchase - Foils | 1,02,640 | 1,15,057 |
| Purchase - Paper Napkins | 57,525 | 34,515 |
| Purchase - House Keeping Materials | 1,94,654 | 1,48,057 |
| Purchase - Sports Materials (Tennies Balls) | 60,253 | - |

## PROVISIONAL INCOME & EXPENDITURE ACCOUNTS OF FNCC FOR THE MONTH OF FEBRUARY, 2026

### Monthly Report : Cards, Liquor, Canteen, Sports Center & Rooms


### Division of EXPENDITURE - FEBRUARY, 2026

| PARTICULARS | EXP. FOR THE MONTH JAN'26 | EXP. FOR THE MONTH FEB'26 |
|---|---|---|
| Telephone charges | 6,543 | 5,412 |
| Pooja Expenses | 2,000 | 2,000 |
| Printing & Stationery including News Letter | 1,24,938 | 1,84,929 |
| PVC Metalic Smart Cards Printing Charges | 3,500 | 10,600 |
| Conveyance exp. | 5,738 | 29,932 |
| Repairs & Maintenance charges - GENERAL | 1,45,014 | 2,52,267 |
| Repairs & Maintenance charges - Kitchen | 47,360 | 38,360 |
| Repairs & Maintenance Charges - Fire Equipment | 10,000 | 10,000 |
| Repairs&Maintenance Charges-Guest Room | - | 32,549 |
| Repairs & Maintenance charges Computers, Xerox & Printers | 6,500 | 2,969 |
| Repairs & Maintenance charges - Clubman Billing Software | 49,674 | 43,393 |
| Repairs & Maintenance Charges - Swimming Pool | 25,000 | - |
| Repairs & Maintenance Charges - Sports Area | 11,000 | - |
| Annual Maintenance Charges- Air Conditioners | 15,750 | 1,95,500 |
| Annual Maintenance Charges- Lift | - | 62,948 |
| Annual Maintenance Charges- Tally | 12,000 | - |
| Maintenance Charges - Electrical | 31,608 | 200 |
| Maintenance Charges - Generator | - | 33,495 |
| Medical Expenses | 3,096 | 3,117 |
| Tenet Diagnostic Lab Test Charges | 1,10,830 | 1,33,990 |
| Movie Expenses | 1,000 | 1,000 |
| Womens Entertainment Expenses (Regular) | 16,500 | - |
| Office Maintenance Exps. | 3,078 | 4,462 |
| Insurance - Staff & Family Health Policy | - | 12,07,128 |
| Fire Licence | - | 10,000 |
| Transportation Charges \ Hamali chgs. | 6,147 | 6,243 |
| Transportation charges Liquor | 19,400 | 10,000 |
| **Total Other Expenditure** | **24,81,429** | **40,20,540** |
| **Total Expenditure for the month (Rs.)** | **89,34,458** | **1,04,35,460** |

## Condolences



It is very much regretted to inform that the following esteemed Member of the FNCC have demised on the date shown. the FNCC express its deep condolences for the demise of the Member and shares the grief in this regard with their family Members.



**Late Sri YERRAMSETTY HANUMANTHA RAO**
LM-105, Demised On 07.03.2026

**Late Sri MANTHENA ARJUN RAJU**
PM-105, Demised On 13.03.2026

# అభినందనలు

ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో ఫిబ్రవరి 28 నుండి మార్చి 2 వరకు నిర్వహించిన 14వ అఖిల భారత ఓపెన్ బ్రిడ్జ్ టోర్నమెంట్‌లో, అత్యంత ప్రతిష్టాత్మకమైన "నవయుగ రోలింగ్ ట్రోఫీ"ని శ్రీ జె.వి. రమణమూర్తి, PM-075 మరియు అతని బృందం గెలుచుకున్నారని తెలియజేయడానికి ఎఫ్.ఎన్.సి.సి. చాలా గర్వంగా మరియు సంతోషంగా ఉంది. ఈ టోర్నమెంట్‌లో అమెరికా, శ్రీలంక మరియు దుబాయ్ జట్లతో సహా మొత్తం 52 జట్లు పాల్గొన్నాయి. ఇది అత్యంత పోటీతత్వంతో కూడిన మరియు ఘన విజయంగా నిలిచింది.



## ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడిగా సత్యనారాయణ

విజయవాడలో జరిగిన ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) 11వ ప్లీనరీ సమావేశంలో ఐజెయు జాతీయ కార్యవర్గ సభ్యుడిగా కొంజేటి సత్యనారాయణ, S-045 ఎన్నికయ్యారు. మార్చి 28, 29 తేదీల్లో రెండురోజుల పాటు నిర్వహించిన ఐజెయు సమావేశాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు మహా సభలో పాల్గొన్నారు. సత్యనారాయణ గతంలో ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ ప్రధాన కార్యదర్శిగా రెండు పర్యాయాలు పని చేశారు. దూరదర్శన్ స్క్రీనింగ్ కమిటీ మెంబర్‌గాను పని చేశారు. సత్యనారాయణ ఎంపిక పట్ల FNCC హర్షం వెలిబుచ్చింది.



## FNCC APP

Download "FNCC App" for Mobile Phones (Android & Apple Phones):

**User ID:** Member's Membership Number.
[ Example: The Membership Number should be typed as: PM-002 ]

**Pass Word:** Member's Date of Birth.
[ Example: The Date of Birth of the Member should be typed as: 15081947 ]

Link to download FNCC-App into Android Mobile Phones:
https://play.google.com/store/apps/details?id=in.clubman.fncc

Link to download FNCC-App into Apple Mobile Phones:
https://apple.com/us/app/film-nagar-cultural-center/idl470754547




080473 59992
MG. Secunderabad - M. G. Road | Kushaiguda




# Observance of "DRESS CODE", "SILENCE" & "NO SMOKING" - A must.

| | |
|---|---|
| Every Day:<br>**Breakfast - 7.30 am to 10.30 am** | Every Day :<br>**Snacks - 07.30 pm to 10.30 pm** |
| Every Day :<br>**Lunch - 12.30 pm to 2.30 pm** | Every Day :<br>**Dinner - 07.00 pm to 10.30 pm** |
| Every Day :<br>**Tiffins - 04.30 pm to 7.30 pm** | Every Sunday:<br>**Buffet Breakfast - 7.30 am - 10.30 am**<br>**Buffet Lunch - 12.30 pm - 3.00 pm** |
| Every Saturday: **Screening of Movies 07.00 pm @ NTR Lawns** | Every Sunday:<br>**Tombola - 07.00 pm onwards** |

**HELP LINE for any other Information & Guidance:**
**Mr. P. Venkata Rao**
Asst. General Manager
Cell: 9908363000

**For any Accounts & Billing Issues Please Contact:**
**Mr. R.A.R Murthy**
Accounts Manager
Cell: 9949323603

**Guest Room No. 9010224415**

**Parcel No. 9010163444**

**SECURITY No. - 9010063135**